# మైక్రో ఫైనాన్స్ పల్స్

సంచిక 7 నవంబర్ 2020



# విశ్లేషణ అధికారులు

ఈక్విఫాక్స్

కిరణ్ సముద్రాల
వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్
kiran.samudrala@equifax.com

శృతి జోషి
అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ - అనలిటిక్స్
shruti.joshi@equifax.com

ఖ్యాతి ఖజురియా
అసిస్టెంట్ మేనేజర్ – అనలిటిక్స్
khayati.khajuria@equifax.com

వందనా పాంచాల్
సీనియర్ ఎగ్జిక్యూటివ్ - అనలిటిక్స్
vandana.panchal@equifax.com

సిడ్బి

కైలాష్ చందర్ భాను
చీఫ్ జనరల్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి
erdav@sidbi.in

రంగదాస్ ప్రభావతి
డెప్యూటీ జనరల్ మేనేజర్ – ఈఆర్‌డిఏవి
erdav@sidbi.in

రమేష్ కుమార్
అసిస్టెంట్ మేనేజర్ - ఈఆర్‌డిఏవి
rameshk@sidbi.in

## విషయ సూచిక


- కార్యనిర్వాహక సారాంశం
- సంక్షిప్తాలు & పదకోశం
- మైక్రోఫైనాన్స్ పరిరంగం అవలోకనం
- రుణ పంపిణీ పోకడలు
- పరిరంగం రిస్క్ ప్రొఫైల్
- భౌగోళిక అవగాహన
- మైక్రోఫైనాన్స్ సంస్థలు & కోవిడ్ – 19
- ఆకాంక్ష జిల్లాలు
- సమగ్ర రాష్ట్ర ముఖచిత్రం: బీహార్

# కార్యనిర్వాహక సారాంశం

మా తాజా వార్తా లేఖకు స్వాగతం. మా సంచికలు అన్నీ మైక్రోఫైనాన్స్ రంగంలో అనుభవాల్ని మరియు ఈ రంగంలో అవుతున్న మార్పులని మీకు ఎల్లప్పుడూ అందిస్తాయని ఆశిస్తున్నాం. ఈ మైక్రోఫైనాన్స్ పల్స్ 7 వ సంచికలో మైక్రోఫైనాన్స్ రంగంలో పంపిణీ మరియు పోర్టుఫోలియోలో జరిగిన రుణపోకడలు, పరిరంగం యొక్క సంస్థాగత పోకడలతో పాటు భౌగోళిక చలనం గురించి కూడా ప్రధానాంశంగా పేర్కొనడం జరిగింది.

సెప్టెంబర్ 30, 2020 నాటికి, మైక్రోఫైనాన్స్ రంగంలో సుమారుగా 6 కోట్ల ప్రత్యక్ష రుణగ్రహీతులకి సేవలను అందించడం జరిగింది. మైక్రోఫైనాన్స్ రంగం తన పోర్టఫోలియో బాకీలలో గత సంవత్సరాల పైన 14 శాతం వృద్ధి సాధించింది. మైక్రోఫైనాన్స్ రంగంలో సెప్టెంబర్ 30, 2020 కి పోర్టఫోలియో బాకీలు రూ.2,27,844 కోట్ల దగ్గర నిలిచింది. చిన్న విత్తీయ బ్యాంకులు (Small Finance Banks) వాటి పోర్టఫోలియో బాకీలలో గత సంవత్సరాల పైన 24 శాతం వృద్ధి సాధించాయి. బ్యాంకులు తమ పోర్టఫోలియో బాకీలలో 41 శాతం వృద్ధి మరియు నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు 31 శాతం వృద్ధి సాధించాయి.

మైక్రోఫైనాన్స్ పరిరంగం నెమ్మది నెమ్మదిగా మందడి నుంచి కోలుకుంటోంది. JAS'20 లో రూ.32,375 కోట్లు 92 లక్షల రుణాలు వితరణ చేసింది. ఈ వితరణన AMJ'20 త్రైమాసికంతో పోలిస్తే వాల్యూమ్ పరంగా 300 శాతం ఎక్కువ మరియు విలువ పరంగా 393 శాతం ఎక్కువగా ఉంది. వితరణ జరిగిన రూ.32,375 కోట్ల ఋణాలలో 70 శాతం వితరణ పదివేల నుంచి యాభైవేల పరిధిలో జరిగింది. రుణ పంపిణీ పరంగా అన్నీ త్రైమాసికాలలో బ్యాంకుల వితరణ అత్యధికం, బ్యాంకుల తరువాత నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు అధిక వితరణ చేసాయి. సగటు టికెట్ పరిణామం (Average Ticket Size) చూస్తే JAS'20 త్రైమాసికంలో JAS'19 త్రైమాసికం కన్నా 5 శాతం వృద్ధి సాధించింది. చెల్లించబడని రుణాలు సెప్టెంబర్, 2020కి 19.83 శాతం ఉన్నాయి. ఈ శాతం మైక్రోఫైనాన్స్ రంగంలో అన్నీ త్రైమాసికాలలో అత్యధికంగానే ఉంది.

ఇండియాలో మొత్తం పోర్టఫోలియోలో టాప్ 9 రాష్ట్రాలు 75 శాతం కన్నా ఎక్కువ దోహదం చేసాయి. పోర్టఫోలియో బాకీలలో తమిళనాడు మరియు వెస్ట్ బెంగాల్ ఒక్కొక్కటి 15 శాతం దోహదం చేశాయి. తమిళనాడు మరియు వెస్ట్ బెంగాల్ లో 90+ రోజులలో చెల్లించబడని రుణాలు (అపరాధాలు) అత్యంత ఉత్తమంగా 0.25 శాతం మరియు 0.38 శాతం దగ్గర ఉన్నాయి. ఇండియాలో మొత్తం పోర్టఫోలియోలో ఆశాజనక జిల్లాలు 12 శాతం తోడ్పడ్డాయి మరియ 90+ రుణ అపరాధాలు 0.35 శాతం దగ్గర ఉంది.

మొత్తం భారత దేశంలో పోర్టఫోలియో బాకీలలో 11 శాతం భాగంతో బీహార్ మూడవ స్థానంలో ఉంది. సెప్టెంబర్, 2020 కి బీహార్ లో సగటు టికెట్ పరిణామం (Average Ticket Size) రూ.38,209 దగ్గర ఉంది, ఇది మొత్తం ఇండియాలో సగటు టికెట్ పరిణామంతో పోలిస్తే, 8 శాతం అధికంగా ఉంది. భీహార్ లో బ్యాంకుల అత్యధిక సగటు టికెట్ పరిణామం రూ.42,743 గా ఉండగా, చిన్న విత్తీయ బ్యాంకుల అత్యధిక సగటు టికెట్ పరిణామం రూ.41,457 గా ఉంది. బీహార్ లో సెప్టెంబర్, 2020 నాటికి 90+ రోజుల రుణ అపరాధాలు 0.18 శాతం దగ్గర నిలిచింది.

కోవిడ్ – 19 మహమ్మారి వ్యాపించిన కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల కార్యకలాపాలలో అంతరాయం కలిగింది. దీని కారణంగా, మైక్రోఫైనాన్స్ క్షేత్రంలో కూడా మాంద్యం ఏర్పడింది. JAS'19 త్రైమాసికంలో టాప్ 5 రాష్ట్రాల వాల్యూమ్ మరియు విలువలో ఋణ వితరణ 56 శాతం ఉండగా, కోవిడ్-19 కారణంగా ఇది తగ్గి JAS'20 త్రైమాసికంలో 52 శాతానికి పడిపోయింది. JAS'19 త్రైమాసికంలో టాప్ 5 రాష్ట్రాలు 103 లక్షల రుణాలు వితరణ చేసాయి. JAS'20 త్రైమాసికంలో ఈ టాప్ 5 రాష్ట్రాలు 49 లక్షలు రుణ వితరణ చేశాయి, ఇది JAS'19 త్రైమాసికంతో పోలిస్తే 53 శాతం తక్కువ. JAS'19 త్రైమాసికం నుండి JAS'20 త్రైమాసికనికి రుణ వితరణ 50 శాతం తగ్గిపోయింది.

# సంక్షిప్తాలు మరియు పదకోశం

- Average Ticket Size (ATS) - సగటు టికెట్ పరిమాణం = Disbursed Amount / Number of Loans = మొత్తం పంపిణీ / రుణాల సంఖ్య
- Days Past Due (DPD) = డిపిడి - డేస్ పాస్ట్ డ్యూ – రుణ అపరాధ రోజులు
- Live POS or Borrowers or Active Loans = 0 to 179 DPD + New Accounts + Current Accounts = ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు లేదా రుణగ్రహీతలు లేదా క్రియాశీల రుణాలు = 0 నుండి 179 DPD + కొత్త ఖాతాలు + ప్రస్తుత ఖాతాలు
- Micro Finance Institution (MFI) = మైక్రోఫైనాన్స్ సంస్థ
- Portfolio Outstanding (POS) - పోర్ట్‌ఫోలియో బాకీలు
- Union Territory (UT) = కేంద్రపాలిత ప్రాంతం
- యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ (AD) – మానవ అభివృద్ధి సూచిక కొన్ని మిశ్రమ సూచికల మీద ఆధారపడి ఉంటుంది. అవి ఆరోగ్యం మరియు పోషకాహారం, విద్య, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక చేరిక, నైపుణ్య అభివృద్ధి మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాలు. మానవ అభివృద్ధి సూచికని మెరుగుపరచడానికి నీతి ఆయోగ్, భారత ప్రభుత్వం జనవరి, 2018లో 117 జిల్లాలను ఆకాంక్ష జిల్లాలుగా లేదా యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్‌గా గుర్తించింది.
- 1-179 = 1 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 1-29 = 1 నుండి 29 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30-59 = 30 నుండి 59 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 60-89 = 60 నుండి 89 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90-179 = 90 నుండి 179 డిపిడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 30 + రుణ అపరాధం = 30-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- 90 + రుణ అపరాధం = 90-179 డీపీడి / ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో బాకీలు
- JAS'19 = జూలై 2019 నుండి సెప్టెంబర్ 2019 వరకు
- OND'19 = అక్టోబర్ 2019 నుండి డిసెంబర్ 2019 వరకు
- JFM'20 = జనవరి 2020 నుండి మార్చి 2020 వరకు
- AMJ'20 = ఏప్రిల్ 2020 నుండి జూన్ 2020 వరకు
- JAS'20 = జూలై 2020 నుండి సెప్టెంబర్ 2020 వరకు


# మైక్రోఫైనాన్స్ పరిరంగం సమగ్ర అవలోకనం



MicrofinancePulse

# మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ సమగ్ర అవలోకనం – సెప్టెంబర్ 30, 2020 నాటికి

గ్రాఫ్ 01




| సెప్టెంబర్ 30, 2020 వరకు స్నాప్ షాట్ | బ్యాంకులు | చిన్న విత్తీయ బ్యాంకులు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | పరిరంగం మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ('000) | 25,320 | 14,423 | 24,729 | 7,791 | 781 | 73,044 |
| ప్రత్యక్ష రుణాలు ('000) | 36,726 | 20,329 | 36,177 | 8,580 | 1,052 | 102,864 |
| పోర్ట్‌ఫోలియో (కోట్లలో) | 93,410 | 42,682 | 70,142 | 19,838 | 1,772 | 227,844 |
| పంపిణీ చేసిన మొత్తం (కోట్లలో) - JAS'20 | 17,301 | 4,411 | 9,051 | 1,172 | 440 | 32,375 |
| సగటు టికెట్ పరిమాణం (రూ)-JAS'20 | 38,862 | 31,678 | 31,956 | 32,006 | 29,719 | 35,225 |
| 30+ రుణ అపరాధం (ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో) | 6.03% | 2.79% | 4.21% | 2.04% | 1.34% | 4.48% |
| 90+ రుణ అపరాధం (ప్రత్యక్ష పోర్ట్‌ఫోలియో) | 0.39% | 0.26% | 1.25% | 0.35% | 0.53% | 0.63% |


పట్టిక – 01

- సెప్టెంబర్ 30, 2020 నాటికి పరిరంగం పోర్ట్ ఫోలియో బాకీలు రూ.227,844 కోట్లు దగ్గర ఉండగా, ఇందులో బ్యాంకులు 41 శాతం మార్కెట్ వాటాతో ప్రముఖంగా నిలిచాయి.
- JAS'20 త్రైమాసికంలో పంపిణీ విలువ రూ.32,375 కోట్లు ఉంది. ఇది లాక్ డౌన్ త్రైమాసికం (AMJ'20) వృద్ధిపైన 393% వృద్ధిని నమోదు చేసింది. జూన్, 2020 త్రైమాసికంలో రూ.6,040 కోట్లుగా నిలిచిన పంపిణీ, సెప్టెంబర్, 2020 త్రైమాసికనికి రూ.12,724 కోట్లు వరకు పెరిగింది.
- JAS '20 త్రైమాసికానికి పంపిణీ వృద్ధిలో 53 శాతం వాటాతో బ్యాంకులు ముందంజలో ఉన్నాయి.
- కోవిడ్-19 వలన చేయబడిన లాక్ డ వ్యవధి తరువాత, JFM'20 త్రైమాసికంలో ఉన్న పరిరంగం ATS (సగటు టికెట్ పరిమాణం) తో పోలిస్తే JAS'20 త్రైమాసికంలో పరిరంగం ATS (సగటు టికెట్ పరిమాణం) 96 శాతం కోలుకుంది.
- సెప్టెంబర్, 2020 నాటికి బ్యాంకుల ATS (సగటు టికెట్ పరిమాణం) రూ.38,862 దగ్గర నిలిచింది. ఇది పరిరంగం ATS (సగటు టికెట్ పరిమాణం) (రూ.35,225) కన్నా 10 శాతం ఎక్కువ.
- నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు సెప్టెంబర్ 30, 2020 నాటికి 90+ రోజుల ఋణ అపరాధాలు (1.25 శాతం) అత్యధికంగా నమోదు చేసాయి.
- గమనిక: MFI విభాగంలో ~ 6 కోట్ల ప్రత్యేక ప్రత్యక్ష రుణగ్రహీతలు ఉన్నారు. వినియోగదారులు బ్యాంకులలో, చిన్న విత్తీయ బ్యాంకులలో , నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలతో, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలతో, మరియు లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలతో బహుళ సంబంధాల వల్ల కస్టమర్ల యొక్క ప్రత్యేకమైన సంఖ్యలో తేడా వచ్చింది.

# మైక్రోఫైనాన్స్ పరిరంగం అవలోకనం

గ్రాఫ్-02

రుణదాతల రకం ప్రకారం మార్కెట్ వాటా పోకడలు




పోర్ట్‌ఫోలియో బాకీలు (కోట్లలో)

| వివరణ | సెప్టెంబర్, 2019 | డిసెంబర్, 2019 | మార్చి, 2020 | జూన్, 2020 | సెప్టెంబర్, 2020 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 80,526 | 83,725 | 90,643 | 91,922 | 93,410 |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 34,290 | 36,639 | 40,539 | 39,225 | 42,682 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు | 63,394 | 67,104 | 74,771 | 71,342 | 70,142 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | 19,508 | 19,415 | 20,225 | 19,875 | 19,838 |
| లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | 1,970 | 1,802 | 1,896 | 1,841 | 1,772 |
| పరిరంగం మొత్తం | 199,688 | 208,686 | 228,074 | 224,205 | 227,844 |
| త్రైమాసికం పై త్రైమాసికం పెరుగుదల ధర శాతం | - | 5% | 9% | -2% | 2% |

- మైక్రోఫైనాన్స్ పరిరంగం 2019 సెప్టెంబర్ నుండి 2020 సెప్టెంబర్ వరకు 14 శాతం పెరిగింది
- అత్యధిక పోర్ట్‌ఫోలియో వృద్ధిలో చిన్న విత్తీయ బ్యాంకులు సంవత్సరం పై సంవత్సరంలో వృద్ధిని చూపించాయి. సెప్టెంబర్, 2019 మీద సెప్టెంబర్, 2020లో 24 శాతం వృద్ధి మరియు సెప్టెంబర్, 2020 లో జూన్, 2020 త్రైమాసికం పై 9 శాతం వృద్ధిని చూపించాయి.
- జూన్, 2020 లో గమనించబడిన విశేషం ఏమిటంటే, కోవిడ-19 లాక్ డౌన్ వలన ఈ త్రైమాసికంలో కొత్త రుణాలలో తరుగుదల వచ్చి పోర్ట్‌ఫోలియో బాకీలు తగ్గాయి.


# రుణ పంపిణీ పోకడలు



## రుణ పంపిణీ పోకడలు – సంస్థ వారీగా

గ్రాఫ్-03

రుణదాత రకం ద్వారా మార్కెట్ వాటా పోకడలు




పంపిణీ చేసిన రుణాల సంఖ్య (లక్షలలో)


| రుణదాత వారీగా | JAS'19 | OND'19 | JFM'20 | AMJ'20 | JAS'20 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 68 | 74 | 83 | 14 | 45 |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 31 | 33 | 33 | 6 | 14 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు - మైక్రోఫైనాన్స్ సంస్థలు | 70 | 70 | 72 | 2 | 28 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | 13 | 12 | 11 | 0 | 4 |
| లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | 2 | 3 | 2 | 1 | 1 |
| పరిరంగం మొత్తం | 184 | 192 | 201 | 23 | 92 |

పట్టిక – 03

- దేశవ్యాప్తంగా లాక్ డౌన్ కారణంగా AMJ'20 త్రైమాసికంలో పంపిణీ 6,565 కోట్లకు పడిపోయింది.
- లాక్ డౌన్ వ్యవధిలో పంపిణీకి బ్యాంకులు 67 శాతం మరియు చిన్న విత్తీయ బ్యాంకులు 22 శాతం పంపిణీ చేసి అత్యధికంగా దోహదపడ్డాయి.
- JAS'20 లో గణనీయమైన పునరుద్ధరణ (రికవరీ) గమనించబడినది. AMJ'20 పైన JAS'20లో పంపిణీ చేసిన రుణాల విలువ 393 శాతం పెరిగింది. ఈ పునరుద్ధరణలో బ్యాంకుల వాటా 43 శాతం ఉండగా, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థల వాటా 28 శాతం దగ్గర నిలిచింది.
- అయితే, JAS'20 త్రైమాసికంలో రుణ పంపిణీ విలువ లాక్ డౌన్ కు ముందున్న త్రైమాసికంతో పోలిస్తే JFM'20) 44 శాతం దగ్గర నిలిచింది.
- పరిమాణం (వాల్యూమ్) లో JAS'20లో రుణ పంపిణీ వృద్ధిని AMJ'20 త్రైమాసికంతో పోలిస్తే, 300 శాతం పెరిగింది.

**గమనిక:** సెప్టెంబర్ 2020 నాటికి పంపిణీ పోకడలు బ్యూరోకు సమర్పించిన ప్రాతిపదిక డేటా ప్రకారం ఇవ్వబడింది

## పరిరంగం టికెట్ పరిమాణం (సైజ్) పోకడలు




| టికెట్ సైజ్ | JAS'19 | OND '19 | JFM'20 | AMJ'20 | JAS'20 | సంవత్సరం పై సంవత్సరం పెరుగుదల ధర (శాతంలో) |
|---|---|---|---|---|---|---|
| 0 నుండి 10 వేల వరకు | 11 | 10 | 9 | 2 | 4 | -64% |
| 10 వేల నుండి 20 వేల వరకు | 14 | 13 | 12 | 11 | 16 | 14% |
| 20 వేల నుండి 30 వేల వరకు | 50 | 48 | 46 | 2 | 17 | -66% |
| 30 వేల నుండి 40 వేల వరకు | 60 | 62 | 63 | 3 | 21 | -65% |
| 40 వేల నుండి 50 వేల వరకు | 25 | 29 | 33 | 2 | 16 | -36% |
| 50 వేల నుండి 60 వేల వరకు | 10 | 15 | 19 | 2 | 9 | -10% |
| 60 వేల పైన | 13 | 15 | 19 | 2 | 9 | -31% |
| మొత్తం | 184 | 192 | 201 | 23 | 92 | -50% |
| త్రైమాసికం పై త్రైమాసికంలో పెరుగుదల ధర (శాతంలో) | - | 4% | 5% | -89% | 300% | - |
| దేశం మొత్తంలో సగటు టికెట్ పరిమాణం (రూ.) | 33,404 | 34,814 | 36,748 | 28,059 | 35,225 | 5% |
| త్రైమాసికం పై త్రైమాసికంలో సగటు టికెట్ పరిమాణం పెరుగుదల ధర (శాతంలో) | - | 4% | 6% | -24% | 26% | - |

పట్టిక 04

లాక్ డౌన్ వ్యవధిలో లేదా AMJ'20 త్రైమాసికంలో 10 వేల నుండి 20 వేల టికెట్ సైజు రుణాలకి (47 శాతం మార్కెట్ వాటా) డిమాండ్ (గిరాకీ) పెరిగింది.

టికెట్ సైజ్ పది వేల నుండి 20 వేల రుణాలను ఇతర టికెట్ సైజ్ రుణాలతో పోలిస్తే, సంవత్సరం పై సంవత్సరం పెరుగుదల ధర 14 శాతం నమోదు చేయబడినది.


పరిరంగంలో సగటు టికెట్ పరిణామం JAS'20 త్రైమాసికంలో సంవత్సరం పై సంవత్సరం వృద్ధిలో అత్యధిక 5 శాతం వృద్ధిని సాధించింది.

పరిశ్రమలో త్రైమాసికం పై త్రైమాసికంలో సగటు టికెట్ పరిమాణం పెరుగుదల ధర JAS'20లో AMJ'20 పైన 26 శాతం వృద్ధిని సాధించింది. సగటున, ఈ త్రైమాసికం పెరుగుదల ధర 4 శాతం నుండి 6 శాతం పరిధిలో ఉన్నది.

# పరిరంగం రిస్క్ ప్రొఫైల్



## పరిరంగం రిస్క్ ప్రొఫైల్




గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధం (శాతంలో)

| త్రైమాసికం నివేదన | 1 – 29 రోజుల గడువు మధ్యలో బాకీ ఉన్న రుణ అపరాధం | 30-59 రోజుల గడువు మధ్యలో బాకీ ఉన్న రుణ అపరాధం | 60-89 రోజుల గడువు మధ్యలో బాకీ ఉన్న రుణ అపరాధం | 90-179 రోజుల గడువు మధ్యలో బాకీ ఉన్న రుణ అపరాధం | 1-179 రోజుల గడువు మధ్యలో ఉన్న రుణ అపరాధం |
|---|---|---|---|---|---|
| సెప్టెంబర్'19 | 1.31% | 0.38% | 0.24% | 0.43% | 2.36% |
| డిసెంబర్'19 | 1.79% | 0.70% | 0.37% | 0.54% | 3.40% |
| మార్చ్'20 | 3.72% | 0.49% | 0.41% | 0.87% | 5.49% |
| జూన్'20 | 1.30% | 1.03% | 0.43% | 0.43% | 3.20% |
| సెప్టెంబర్'20 | 15.35% | 3.47% | 0.39% | 0.63% | 19.83% |

పట్టిక-05

- పరిరంగం 1+ అపరాధాలు సెప్టెంబర్ 2020 లో 19.83% వద్ద గరిష్ట స్థాయిని చూపించయు
- 1-29 రోజుల గడువు మధ్యలో ఉన్న రుణ అపరాధాలు మరియు 30-59 రోజుల గడువు మధ్యలో ఉన్న రుణ అపరాధాలు జూన్, 2020 తో పోలిస్తే సెప్టెంబర్, 2020 లో 14.05 శాతం మరియు 2.44 శాతం గణనీయమైన పెరుగుదల చూపించింది.


గమనిక - పోర్ట్‌ఫోలియో బాకీలు ఆధారం పైన రుణ అపరాధాలు లెక్కించబడ్డాయి

# భౌగోళిక వ్యాప్తి




MicrofinancePulse

## సెప్టెంబర్, 2020 నాటికి రాష్ట్ర / కేంద్రపాలిత వారీగా పోర్ట్‌ఫోలియో బాకీలు





- దేశం మొత్తంలో పోర్ట్‌ఫోలియో బాకీలు సెప్టెంబర్, 2020 నాటికి  రూ.227,844 కోట్లు దగ్గిర నిలిచి ఉంది
- దేశం మొత్తం పోర్ట్‌ఫోలియో బాకీలలో 9 రాష్ట్రాలు అత్యధికంగా 75 శాతం కన్నా ఎక్కువ సహకారం అందిచాయి (తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, బీహార్,
- కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మద్య ప్రదేశ్, ఒడిషా, అస్సాం)
- మెజారిటీ భారత రాష్ట్రాలలో  పోర్ట్‌ఫోలియో బాకీలు రూ.5,000 కోట్ల కన్నా ఎక్కువ

## సెప్టెంబర్, 2020 నాటికి రాష్ట్ర / కేంద్రపాలిత వారీగా 90+ గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు




- దేశం మొత్తంలో 90+ గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు సెప్టెంబర్, 2020 నాటికి 0.63 శాతం దగ్గర నిలిచి ఉంది
- అగ్ర మైక్రోఫైనాన్స్ సంస్థలు కలిగిన రాష్ట్రాలు – పశ్చిమ బెంగాల్, తమిళనాడు మరియు బీహార్, దేశం మొత్తంతో పోలిస్తే సెప్టెంబర్, 2020 నాటికి 90+ గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు తక్కువగా నిలిచాయి.

# సూక్ష్మ ఆర్థిక పరిరంగం మరియు కోవిడ్ -19



## సూక్ష్మ ఆర్థిక పరిరంగం మరియు కోవిడ్ -19 ప్రభావం

| టాప్ 5 రాష్ట్రాలు | JAS'19 (రుణ వితరణ జరిగిన ఖాతాలు – సంఖ్య లక్షలలో) | JAS '20 (రుణ వితరణ జరిగిన ఖాతాలు – సంఖ్య లక్షలలో) | వృద్ధి శాతం | సెప్టెంబర్ 23, 2020 నాటికి మొత్తం కోవిడ్ -19 కేసులు |
|---|---|---|---|---|
| తమిళనాడు | 27 | 13 | -51% | 552,674 |
| పశ్చిమ బెంగాల్ | 22 | 11 | -47% | 231,484 |
| బీహార్ | 20 | 9 | -56% | 172,854 |
| కర్ణాటక | 19 | 9 | -54% | 533,850 |
| మహారాష్ట్ర | 15 | 6 | -58% | 1,242,770 |

పట్టిక-06

| టాప్ 5 రాష్ట్రాలు | JAS'19 (ఋణ వితరణ మొత్తం – సంఖ్య కోట్లలో) | JAS '20(ఋణ వితరణ మొత్తం – సంఖ్య కోట్లలో) | వృద్ధి శాతం | సెప్టెంబర్ 23, 2020 నాటికి మొత్తం కోవిడ-19 కేసులు |
|---|---|---|---|---|
| తమిళనాడు | 8,845 | 3,980 | -55% | 552,674 |
| పశ్చిమ బెంగాల్ | 9,225 | 5,057 | -45% | 231,484 |
| బీహార్ | 6,810 | 3,441 | -49% | 172,854 |
| కర్ణాటక | 5,004 | 2,766 | -45% | 533,850 |
| మహారాష్ట్ర | 4,377 | 1,974 | -55% | 1,242,770 |

- వాల్యూమ్ మరియు విలువ ప్రకారం రుణ పంపిణీలో టాప్ 5 రాష్ట్రాల సహకారం JAS'19 లో 56 శాతం ఉండగా, ఇది మహమ్మారి కారణంగా JAS'20 లో 52 శాతానికి తగ్గింది.
- JAS'19 లో టాప్ 5 రాష్ట్రాలు 103 లక్షల రుణాలు వితరణ చేశాయి. JAS'20 లో టాప్ 5 రాష్ట్రాల రుణ వితరణ 49 లక్షలు మాత్రమే ఉంది. ఇది JAS'19 కన్నా 53 శాతం తక్కువ.
- టాప్ 5 రాష్ట్రాలకు రుణ వితరణ విలువ JAS'19 పైన JAS'20 లో 50 శాతం తగ్గింది

కోవిడ్ 19 డాటా సోర్స్ : https://www.mygov.in/covid-19


# ఆకాంక్ష జిల్లాలు




MicrofinancePulse

## ఆకాంక్ష జిల్లాలు – సెప్టెంబర్, 2020 నాటికి అవలోకన

గ్రాఫ్ 06




Graph-07




| ఆకాంక్ష జిల్లాల వృద్ధి వివరాలు | డిసెంబర్, 2017 | సెప్టెంబర్, 2020 | వృద్ధి శాతం |
|---|---|---|---|
| క్రియాశీల ఖాతాదారులలో ప్రవేశం (వేలల్లో) | 4,155 | 7,308 | 76% |
| రుణ వితరణ రుసుం (కోట్లలో) | 14,374* | 22,659** | 58% |
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 6,925 | 12,654 | 83% |
| పోర్టఫోలియో బాకీలు (కోట్లలో) | 11,175 | 26,726 | 139% |
| 30+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు | 1.54% | 3.02% | - |
| 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు | 0.75% | 0.35% | - |


*జనవరి, 2017 నుండి డిసెంబర్, 2017 వరకు చేసిన రుణ వితరణ / **అక్టోబర్, 2019 నుండి సెప్టెంబర్, 2020 వరకు చేసిన రుణ వితరణ
పోర్టఫోలియో బాకీలు ఆధారంగా రుణ అపరాధాలు లెక్కించబడినవి

- సెప్టెంబర్, 2020 నాటికి ఆకాంక్ష జిల్లాలలో మొత్తం పోర్టఫోలియో బాకీలలో రూ.26,726 కోట్ల దగ్గిర నిలిచి ఉండగా, ఇందులో బ్యాంకుల వాటా 42 శాతం మరియు నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థల వాటా 35 శాతం దగ్గిర నిలిచింది.
- ఆకాంక్ష జిల్లాలలో నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్పరేషన్లు – మైక్రోఫైనాన్స్ సంస్థలలో 90+ గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు అత్యధికంగా నిలిచాయు.
- డిసెంబర్, 2017 పైన సెప్టెంబర్, 2020 లో పోర్ట్ ఫోలియో బాకీలు 139 శాతం వృద్ధిని నమోదు చేయగా, రుణ వితరణ విలువ 58 శాతం వృద్ధిని నమోదు చేసింది

పట్టిక-08

## ఆకాంక్ష జిల్లాలు– గ్రాహకులు మరియు భౌగోళిక వ్యాప్తి

గ్రాఫ్-08




| జిల్లా | రాష్ట్రం | పోర్ట్ ఫోలియో బాకీలు (కోట్లలో) సెప్టెంబర్, 2020 నాటికి | ప్రత్యక్ష ఖాతాలు (వేలల్లో) సెప్టెంబర్, 2020 నాటికి | ప్రత్యక్ష సంస్థలు లెక్కింపు సెప్టెంబర్, 2020 నాటికి | ప్రత్యక్ష రుణ గ్రహీతలు (వేలల్లో) సెప్టెంబర్, 2020 నాటికి | పోర్ట్ ఫోలియో బాకీలలో 90+ రోజులు గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు |
|---|---|---|---|---|---|---|
| ముజఫరపూర్ | బీహార్ | 1,707 | 793 | 65 | 503 | 0.28% |
| బెగుసరై | బీహార్ | 1,261 | 575 | 62 | 338 | 0.27% |
| పూర్ణియా | బీహార్ | 983 | 433 | 51 | 258 | 0.07% |
| ఔరంగాబాద్ | మహారాష్ట్ర | 950 | 461 | 59 | 227 | 0.76% |
| దహోద్ | గుజరాత్ | 785 | 394 | 38 | 218 | 0.06% |
| అరారియా | బీహార్ | 754 | 341 | 56 | 208 | 0.05% |
| సీతామరహి | బీహార్ | 746 | 357 | 41 | 207 | 0.01% |
| కతిహార్ | బీహార్ | 745 | 332 | 47 | 196 | 1.05% |
| విరుధనగర్ | తమిళనాడు | 743 | 387 | 48 | 195 | 0.40% |
| రామనాథపురం | తమిళనాడు | 611 | 307 | 53 | 163 | 0.10% |

పట్టిక – 09

ఆకాంక్ష జిల్లాలో రుణగ్రహీతలు పోర్ట్ ఫోలియో బాకీలలో 10 వేల నుండి 50 వేల బక్కెట్లలో కేంద్రీకృతమై ఉన్నారు.

సెప్టెంబర్, 2020 పోర్ట్ ఫోలియో బాకీల ఆధారంగా టాప్ 10 ఆకాంక్ష జిల్లాలలో బిహారలో 5 జిల్లాలు కూడా భాగీధారులు. టాప్ 10 ఆకాంక్ష జిల్లాల పోర్ట్ ఫోలియో బాకీలలో 18 శాతం ముజఫరపూర్ జిల్లాది.

టాప్ 10 ఆకాంక్ష జిల్లాలలో భాగమైన సీతామరహి 90+ + రోజులు గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు 0.01 శాతం నమోదు చేసింది. ఇది ఆకాంక్ష జిల్లాలలో సెప్టెంబర్, 2020 నాటికి 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాల బకెట్లో అతి తక్కువ.

బహుళ భౌగోళికాలలో పని చేసే సంస్థల కారణంగా కొన్ని డూప్లికేషన్లు ఉండవచ్చు.


# సమగ్ర రాష్ట్ర ముఖచిత్రం - బీహార్



MicrofinancePulse

## బిహార్ – రాష్ట్ర వీక్షణ

గ్రాఫ్-09





| సెప్టెంబర్, 2020 నాటికి బీహార్ ముఖ్య చిత్రం వీక్షణ | బ్యాంకులు | చిన్న విత్తీయ బ్యాంకులు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్పరేషన్లు – మైక్రోఫైనాన్స్ సంస్థలు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్పరేషన్లు | లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | పరిరంగం మొత్తం |
|---|---|---|---|---|---|---|
| క్రియాశీల రుణాలు (వేలల్లో) | 4468 | 1446 | 4055 | 1131 | 322 | 11422 |
| పోర్ట్ ఫోలియో (కోట్లలో) | 10577 | 3380 | 7577 | 2712 | 592 | 24838 |
| పోర్ట్ ఫోలియో బాకీలలో మార్కెట్ వాటా | 43% | 14% | 30% | 11% | 2% | 100% |
| రుణ వితరణ విలువ –JAS '20 (కోట్లలో) | 1934 | 302 | 832 | 207 | 166 | 3441 |
| సగటు టికెట్ పరిణామం (రూ.) JAS '20 | 42743 | 41457 | 31030 | 34944 | 34653 | 38209 |
| పోర్ట్ ఫోలియో బాకీలలో 30+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు | 1.73% | 1.09% | 2.49% | 0.12% | 0.63% | 1.67% |
| పోర్ట్ ఫోలియో బాకీలలో 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు | 0.06% | 0.06% | 0.45% | 0.01% | 0.22% | 0.18% |

- క్రియాశీల రుణాలు మరియు పోర్ట్ ఫోలియో బకాయిల విషయంలో బీహార్ దేశం మొత్తం **మైక్రోఫైనాన్స్ సంస్థల పోర్ట్ ఫోలియోకు 11 శాతం తోడ్పడుతుంది.**
- JAS '20 త్రైమాసికంలో దేశం మొత్తం సగటు టికెట్ పరిణామం తో పోలిస్తే బీహార్ సగటు టికెట్ పరిణామం 8% ఎక్కువ.
- సెప్టెంబర్ 30, 2020 నాటికి దేశం మొత్తం 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలతో పోలిస్తే బీహార్ లో 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు బాగా నిర్వహించబడినవి.
- మొత్తం పోర్ట్ ఫోలియోలో అన్ని రుణదాతలలో బ్యాంకులు అత్యధికంగా 43 శాతం తోడ్పడ్డాయి.
- బిహార్ లో బ్యాంకుల సగటు టికెట్ పరిణామం అత్యధికంగా రూ. 42,743 ఉండగా, చిన్న విత్తీయ బ్యాంకులు సగటు టికెట్ పరిణామం రూ. 41,457 దగ్గర నిలిచింది.
- ఇతర రుణదాతలతో పోలిస్తే నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కార్పరేషన్లు 30+ మరియు 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలను బాగా నిర్వహించాయి.

## బీహార్ - సంస్థ వారీగా రుణ పంపిణీ పోకడలు

గ్రాఫ్ 10




పంపిణీ చేసిన రుణాల సంఖ్య (వేలల్లో)

| వివరాలు | JAS'19 | OND '19 | JFM'20 | AMJ'20 | JAS'20 |
|---|---|---|---|---|---|
| బ్యాంకులు | 852 | 946 | 1,083 | 209 | 452 |
| చిన్న విత్తీయ బ్యాంకులు | 236 | 278 | 333 | 17 | 73 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు - మైక్రోఫైనాన్స్ సంస్థలు | 724 | 827 | 913 | 14 | 268 |
| నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | 177 | 173 | 162 | 1 | 60 |
| లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు | 40 | 68 | 66 | 48 | 48 |
| పరిరంగం మొత్తం | 2,029 | 2.292 | 2.557 | 289 | 901 |


పట్టిక 11

- JAS'19 తో పోలిస్తే JAS'20లో మహమ్మారి ప్రభావం కనిపిస్తుంది. రుణ పంపిణీ విలువ JAS'19 పైన JAS'20లో 49 శాతం తగ్గింది.
- రుణాల సోర్సింగ్ JAS'19 పైన JAS'20లో 56 శాతం తగ్గింది.
- అన్నీ త్రైమాసికల్లో లోన్ సోర్సింగ్‌లో బ్యాంకుల వాటా అత్యధికంగా ఉండగా, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు– మైక్రోఫైనాన్స్ సంస్థలు బ్యాంకుల తరువాత స్థానంలో నిలిచాయి.
- JAS'20లో లోన్ సోర్సింగ్‌లో బ్యాంకుల వాటా 50 శాతం ఉండగా, నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు 30 శాతంతో బ్యాంకుల తరువాత స్థానంలో నిలిచాయి.
- AMJ'20 పై JAS'20లో లోన్ సోర్సింగ్ 212 శాతం పెరిగింది.

## బీహార్ భౌగోళిక పోర్టఫోలియో సహకారం

గ్రాఫ్-11


రుణదాత వర్గం ద్వారా గ్రాఫ్




బ్యాంకులు | చిన్న విత్తీయ బ్యాంకులు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు – మైక్రోఫైనాన్స్ సంస్థలు | నాన్ బ్యాంకింగ్ ఆర్థిక కంపెనీలు | లాభాపేక్ష లేని మైక్రోఫైనాన్స్ సంస్థలు

గ్రాఫ్ - 12

భౌగోళికంగా 90+ రోజుల పైన బాకీ ఉన్న రుణ అపరాధాలు





- సెప్టెంబర్, 2020 నాటికి గ్రామీణ ప్రాంతం బీహార్ పోర్టపోలియో బాకీలలో 59 శాతం తో అత్యధిక స్థానంలో ఉండగా, సెమీ అర్బన్ (టవును) 39 శాతంతో రెండవ స్థానంలో నిలబడింది. తరువాత స్థానంలో అర్బన్ (పట్నం) 2 శాతం తో నిలబడింది.
- అన్నీ కేతగిరీస్ లో పోర్ట్ ఫోలియో బాకీలలో బ్యాంకులు అత్యధిక వాటాతో ముందంజలో ఉన్నాయి.
- పట్నాలలో 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాలు రాష్ట్ర 90+ రోజుల గడువు మించి బాకీ ఉన్న రుణ అపరాధాల కన్నా ఎక్కువ ఉన్నాయి.

# బీహార్ రుణగ్రహీత పంపిణీ


గ్రాఫ్ 13

ప్రత్యక్ష రుణాల సంఖ్య ద్వారా ప్రత్యక్ష రుణగ్రహీత పంపిణీ




గ్రాఫ్-14

పోర్టఫోలియో బాకీల ద్వారా ప్రత్యక్ష గ్రాహకుల పంపిణీ




41 శాతం బీహార్ రాష్ట్రంలోని రుణగ్రహీతలుకు 2 సూక్ష్మ విత్తీయ రుణాల కన్నా ఎక్కువ రుణాలు ఉన్నాయి

ఇందులో గమనించ దగిన విషయమేమిటంటే 65 శాతం గ్రాహకులు 10 వేల నుండి 50 వేల బకెట్ లో ఉన్నారు

## సిడ్బి గురించి

స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు) 1990 లో పార్లమెంటు చట్టం ప్రకారం స్థాపించబడినది. సిడ్బి సూక్ష్మ, చిన్న (MSME రంగం) మరియు మధ్య తరహా పరిశ్రమల ప్రమోషన్, ఫైనాన్సింగ్ మరియు అభివృద్ధి అనే మూడు ముఖ్య విషయాలను అమలు చేయడానికి మరియు ఇలాంటి కార్యకలాపాల్లో నిమగ్నమైన ఇతర సంస్థలతో సమన్వయం చేయడానికి ప్రధాన ఆర్థిక సంస్థగా ఆదేశించబడినది. గత 30 సంవత్సరాలుగా, సిడ్బి వివిధ ఆర్థిక మరియు అభివృద్ధి చర్యల ద్వారా, సమాజంలోని వివిధ వర్గాలలోని ప్రజల జీవితాలపై, MSME రంగం మొత్తంలో సంస్థలను ప్రభావితం చేసింనది. ఇదే కాకుండా, సిడ్బి MSME పర్యావరణ వ్యవస్థలో అనేక విశ్వసనీయ సంస్థలతో ఒడంబడిక చేసి, ఈ రంగం అభివృద్ధికి సహాయ పడుతోంది.

విజన్ 2.0 లో భాగంగా, MSME రంగంలో ఉన్న సమాచార అసమానతను పరిష్కరించడానికి సిడ్బి వివిధ కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. ఈ దిశలో, మైక్రోఫైనాన్స్ పల్స్ కాకుండా, (1) MSMEల యొక్క అవసరాలు, పనితీరు, చెప్పే MSME పల్స్ మరియు (2) MSE యొక్క మనోభావాలు మరియు ఆకాంక్షలను అంచనా వేయడానికి, పరిరంగం స్పాట్ లైట్లు, పరిరంగం రంగాల సమగ్ర నివేదిక కొరకు (CRISIDEX) క్రిసిడెక్స్ మరియు (3) ఫింటెక్ రుణ విభాగంలో క్రెడిట్ డాటా పై అంతరదృష్టి కొరకు FINTECH PULSE కు నాయకత్వం వహించింది.

## మైక్రోఫైనాన్స్ లో సిడ్బి

మన దేశ ఫైనాన్స్ అంతర్గ్రాహ్య అజెండాలో మైక్రోఫైనాన్స్ ను కూడా కలపడానికి / పెంచడానికి మరియు మద్దతు ఇవ్వడానికి, సిడ్బి మార్గదర్శక పాత్ర పోషించింది. మైక్రోఫైనాన్స్ రంగం లో, మార్చి, 2020 నాటికి బ్యాంక్ 100 MFI లకు 19,871 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. సిడ్బి MFI లకు ఋణం మరియు ఈక్విటీ మద్దతు ఇవ్వడమే కాకుండా, ఈ సంస్థలలో సామర్థ్యాన్ని పెంపొందించే మద్దతుతో పాటు సమ్మతి అంచనా సాధనలు (కంప్లైయెన్స్ అసెస్మెంట్ టూల్స్) కూడా ఏర్పరిచి ఏకీకృతమైన పాలన సంస్కృతిని స్థాపించింది. MFI పరిశ్రమలను ప్రారంభం నుండి పూర్తి స్థాయి పరిశ్రమలగా పరివర్తించడానికి హ్యాండ్‌హోల్డింగ్ మాత్రమే కాకుండా, సిడ్బి 8 భాగస్వామి MFI లను చిన్న విత్తీయ బ్యాంకులగా మరియు యూనివర్సల్ బ్యాంకులగా పరివర్తన చేయడానికి దోహదపడింది. ఒక గణనీయమైన విజయం ఏమిటంటే, MFI ఋణాలలో చిన్న రుణాలను నేరుగా సిడ్బి నుండి (భాగ్యస్వామ్య ఏర్పాట్ల ద్వారా) అందుబాటులో ఉంచడం మరియు మార్కెట్ కన్నా తక్కువ వడ్డీ రేట్లలో అందించడం జరిగినది. ఈ దిశలో ఒక కొత్త అంకురార్పణం - ప్రయాస్ ద్వారా సిడ్బి భాగస్వామ్య ఏర్పాట్ల ద్వారా, పరిరంగం చిట్టాలో దిగువలో ఉన్న చిన్న రుణగ్రహీతలకు 0.50 లక్షల నుండి 5 లక్షల మధ్యలో చిన్న టికెట్ సైజు రుణాలను మార్కెట్ రేట్ల కంటే తక్కువ రేట్లలో అందించడం జరిగినది.

## ఈక్విఫాక్స్ గురించి

ఈక్విఫాక్స్ విశ్వంలో సమాచారానికి సంబంధించిన పరిష్కారం కోసం స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రత్యేకమైన డాటా, వినూత్న విశ్లేషణలు, సాంకేతికత మరియు పరిరంగము నైపుణ్యంను ఉపయోగించి జ్ఞానాన్ని అంతర్దృష్టిగా మార్చడానికి ప్రయత్నిస్తుంది. ఈ అంతర్దృష్టి వ్యాపారం మరియు వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

ఈక్విఫాక్స్ ప్రధాన కార్యాలయం అట్లాంటా లో ఉంది, మరియు ఈ సంస్థ 24 దేశాలలో పెట్టుబడులు పెట్టి లేదా కార్యాలయాలు కలిగి ఉంది. ఈ దేశాలు, ఉత్తర అమెరికా, మధ్య మరియు దక్షిణ అమెరికా, యూరోప్ మరియు ఆసియా పసిఫిక్ ప్రాంతం. ఈ సంస్థ స్టాండర్డ్ & పూర్స్ (ఎస్ & పి) 500® సూచిక మరియు దాని సాధారణ స్టాక్‌లో సభ్యుడుగా, మరియు న్యూయార్క్ స్టాక్ ఎక్స్చేంజ్ (NYSE) లో EFX చిహ్నం క్రింద వర్తకం చేయబడింది. ఈక్విఫాక్స్ లో ప్రపంచవ్యాప్తంగా 11,000 మంది ఉద్యోగులు ఉన్నారు. క్రెడిట్ పరిశ్రమలో 120 సంవత్సరాలకు పైగా ప్రపంచ వారసత్వంతో, 2010 లో, ఈక్విఫాక్స్ భారత మార్కెట్లో ఉనికిని నెలకొల్పి, సిఐసిగా (CIC – Credit Information Company) పనిచేయడానికి ఆర్బిఐ (RBI) లైసెన్స్ పొందింది. గత 9 సంవత్సరాల్లో, ఈ క్రెడిట్ బ్యూరో 4000+ సభ్యులతో (బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్‌ఐలు సహా) వృద్ధి చెందింది. ఈ సభ్యులు రుణాలు తీసుకున్న మిలియన్ల జనాభా మరియు తిరిగి చెల్లించే సమాచారంపై డేటాను ఈక్విఫాక్స్ కు అందిస్తారు. 2014 లో, ఈక్విఫాక్స్ ఒక విశ్లేషణాత్మక సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా భారతదేశంలో తన అడుగుజాడలను మరింత పెంచుకుంది. ఈక్విఫాక్స్ అనలిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ఈక్విఫాక్స్ యొక్క పూర్తిగా యాజమాన్యంలో ఉన్న విశ్లేషణ సంస్థ. ఇది అసమానమైన అనుకూలీకరించిన విశ్లేషణలను అందించడమే కాకుండా, వ్యాపారాల పనితీరు మరియు వినియోగదారుల జీవితాలు రెండింటినీ సుసంపన్నం చేసే పరిష్కారాలు అందిస్తుంది.

## నిరాకరణ

మైక్రోఫైనాన్స్ పల్స్ (రిపోర్ట్) ను ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈక్విఫాక్స్) తయారు చేస్తుంది. నివేదికను యాక్సెస్ చేయడం మరియు ఉపయోగించడం ద్వారా, అటువంటి ఉపయోగం ఈ నిరాకరణకు లోబడి ఉంటుందని వినియోగదారులు అంగీకరిస్తున్నారు మరియు ఒప్పుకుంటున్నారు. ఈ నివేదిక సెప్టెంబర్ 2020 నాటికి మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా మరియు ఈక్విఫాక్స్ సభ్యులు గణనీయంగా అందించబడిన సమాచారం పై ఆధారపడి ఉంది. ఈక్విఫాక్స్ ఈ రిపోర్ట్ తయారీలో సహేతుకమైన జాగ్రత్త తీసుకుంటుంది కానీ, సమర్పించిన సరికాని లేదా సరిపోని సమాచారం వల్ల కలిగే ఖచ్చితత్వం, లోపాలు మరియు / లేదా లోపాలకు ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు. ఈక్విఫాక్స్ రిపోర్ట్ మరియు / లేదా దానిలోని సమాచారం యొక్క సమర్థత లేదా పరిపూర్ణతకు హామీ ఇవ్వదు. ఏదైనా నిర్దిష్ట ప్రయోజనం కోసం అనుకూలత లేదా రిపోర్టుపై ఏదైనా ప్రాప్యత లేదా ఆధారపడటానికి ఈక్విఫాక్స్ బాధ్యత వహించదు మరియు ఈక్విఫాక్స్ అన్నింటినీ స్పష్టంగా నిరాకరిస్తుంది. ఈ రిపోర్ట్ లో ఈక్విఫాక్స్– 1) అప్పు ఇవ్వాలా / ఇవ్వకూడదా అని మరియు 2) సంబంధిత వ్యక్తి / సంస్థతో ఏదైనా ఆర్థిక లావాదేవీల్లోకి ప్రవేశించాలా ప్రవేశించకూడదా అనే విషయాల పై ఎటువంటి సిఫారిసు / అంగీకారం ఇవ్వడం లేదు. నివేదికలో ఉన్న సమాచారం సలహాలను కలిగి ఉండదు మరియు వినియోగదారు ఈ నివేదికలో ఉన్న సమాచారం ఆధారంగా ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దానిలో వివేకం ఉన్న అన్ని విషయాలలో అవసరమైన విశ్లేషణలు నిర్వహించాలి. ఈ రిపోర్ట్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ (రెగ్యులేషన్) చట్టం 2005, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీస్ రెగ్యులేషన్స్, 2006, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు నియమాలు, 2006 లో ఉన్న నిబంధనల ద్వారా నిర్వహించబడుతుంది. ముందస్తు అనుమతి లేకుండా నివేదికలోని ఏ భాగాన్ని కాపీ చేయకూడదు, పంపిణీ చేయకూడదు, ప్రచురించకూడదు.

గమనిక : ఈ తెలుగు అనువాదంలో ఏదైన అస్పష్టత / వ్యత్యాసం ఉంటే, ఇంగ్లీష్ / హిందీ ఎడిషన్ సందర్శించండి. ఇంగ్లీష్ / హిందీ వెర్షన్‌లోని సంబంధిత కంటెంట్ / సందర్భం ప్రబలంగా ఉంటుంది.
Note-In case of any ambiguity/discrepancy in the translated contents in vernacular (vis a vis English / Hindi edition), the respective content/context in English / Hindi version will prevail

## సంప్రదింపు వివరాలు

**ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

నో.931, 3 వ అంతస్తు, బిల్డింగ్ నం. 9,
సాలిటైర్ కార్పరేట్ పార్క్  అంధేరి ఘటకోపర లింకు రోడ్డు,
అంధేరి (ఈస్ట్), ముంబై – 400 093

టోల్ ఫ్రీ నం.  1800 2093247 ecissupport@equifax.com

**స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్వావలంబన  భవన్ , ప్లాట్ నం. సీ-11, 'జి ' బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్
బాంద్రా (ఈస్ట్)
ముంబై - 400 051 మహారాష్ట్ర

టోల్ ఫ్రీ నం. : 1800 226753 www.sidbi.in/en

Copyright © 2020, Equifax Inc., Atlanta, Georgia. All rights reserved. Equifax is a registered trademarks of Equifax Inc.